# ఈవ్ టీజింగ్

(ఆల్ఇండియా రేడియో, విజయవాడ)

కొత్త స్టూడెంట్స్‌కి పాత విద్యార్థులతో పరిచయం ఏర్పడాలని, 'రేగింగ్' అనే పద్ధతి కాలేజీలలో వాడుకలో వుంది.

కానీ

దీనిని సీనియర్స్ మిస్‌యూజ్ చేయడం ఘోరం.

అందమైన కొండలమధ్య శబ్దకాలుష్యానికి దూరంగా పచ్చటి పొలాలమధ్య కట్టబడిన ఈ మెడికల్ కాలేజీలో ట్యూటర్ ఉద్యోగంరావడం, అదీ యం.బి.బియస్‌పూర్తవగానే నిరుద్యోగ సమస్య మొదలవ్వకముందే రావడం తనెంత అదృష్టవంతురాలు!

చిన్నప్పుడెప్పుడో నాన్నగారు సమ్మర్‌టూర్‌కి కారులో బెంగుళూరు తీసుకెళ్తూ, "నాన్నా! దీవెనా! చూసావా? ఇదీ... కోలారు బంగారు గనులుండే ఊరులా" అని చెప్పినప్పుడు తనెంత అనుభూతికి గురైంది! బంగారు గనులే!! ఈ సారెప్పుడైనా చూసితీరాల్సిందే.... అనుకున్న తన ఆశ తీరనేలేదు. ఈనాటిదాకా చిత్రం! ఈ రోజు తనకి బంగారు గనులు చూడాలనిలేనేలేదు. 'ఇలా ఈ తెల్లటి కొండరాళ్ల మీద కూర్చుని, ఆకాశాన్నంటే అశోకచెట్ల ఆకుల మధ్య నుండి వికరణం చెందే సంధ్యా కాంతిని చూస్తూ గంటలు గంటలు గడపగలిగితే అదిచాలదూ! ఈ జీవితానికి!'

ఈ నిశ్శబ్దంలో, ఈ తేమగాలిలో పరచుకుంటున్న ఈ నీలికాంతిలో తనని ఆవహించిన అనుభూతి మధ్యగా ఏమూలోదాక్కుని తొంగిచూస్తున్నట్టుగా ఏదోదిగులు

అర్థం కాని తపన.

'ఎందుకు? ఎందుకని? నిండైన ఆనందాన్ని ఈరోజు ఎందుకని ఆస్వాదించ లేకపోతోంది? ఉరకలువేసే గుండెలోతుల్లో ఎక్కడో చీకటి'

"మనసుపొరల్లో ఏదో అపశృతి, ఏమయ్యుంటుంది? ఏమయ్యుంటుందది?" ప్రొద్దున లేస్తూనే నాన్నగారి దగ్గర నుండి ఉత్తరం అందరూ బాగున్నారనె కబురు అక్కకు ఆడపిల్ల పుట్టిందనే శుభవార్త.

'మరెందుకీ దిగులు?'

ఈ రోజు తనిచ్చినలెక్చర్‌ని ఛీఫ్ మెచ్చుకున్నారు. స్టూడెంట్స్ అదే బడ్డింగ్ డాక్టర్స్ కళ్ళలో తన లెక్చర్‌పట్ల ప్రశంశ తనపట్ల పూజ్యభావం! 'అది చాలదూ ఒక గురువుకి గర్వపడడానికీ, ఆ ఆనందాన్ని జీవిత కాలం దాచుకోవడనికి!'

అయితే ఎందుకీదిగులు? ఈ రోజు సాయంత్రం తన ఫియాన్సీ దగ్గర నుండి జాబు. అందులో ఏం వ్రాసారోనని ఆశగా చింపితే.... ఆనందం! రేపొద్దున వస్తున్నాడు తనకుకాబోయే జీవితి భాగస్వామి. ఆయన్ని చూడాలని ఎంతకోరిగ్గా వుందో అయినా ఏవిటీ అశాంతి.

రెండురోజులు గా మెస్ లో కూరలు బాగలెక అన్నం సహించకనా?ఇప్పుడే ఉదయించిన బుజ్జి పాపను చూడలేక పోతున్నందుకా? పి.జి. ఎంట్రన్స్‌లో సీట్ వస్తుందోరాదోననే టెంక్షనా? కాదు మరిఎందికీ అశాంతి?-

హఠాత్తుగా నామనసునాక్రమించిన చీకటికి కారణం దొరికింది

'ఈ పొద్దున ఏమిచెప్పింది ప్రతిమ? తన సీనియర్ స్టూడెంటు, సోదరిలాటి తనతో ఏమన్నాడని చెప్పింది?'

"నువ్వు పుట్టినప్పుడు నువ్వు వేసుకుని బయటకొచ్చిన డ్రస్సులోనిన్ను చూడాలని వుందంటాడా?..." ఛీ తలచుకుంటే ఎంత జుగుప్సగా వుందీ! కాబోయే ఒక డాక్టర్ మనసులో ఎంత నీచత్వం! ఎంతకుసంస్కారం!

ప్రొద్దున తనలో రేగిన జుగుప్సను జీర్ణించుకుని ప్రతిమకు ధైర్యం చెప్పింది.

ఇవి వెర్రితలలు వేస్తున్న రేగింగ్ రోజులు కొత్త స్టూడెంట్స్‌లో బెరుకుతగ్గాలని పెట్టిన రేగింగ్ ప్రయోజనాన్ని గుర్తించకుండా మెడికల్ కాలేజీలో అడుగుపెచ్చిన క్రొత్త స్టూడెంట్స్‌ని పరిహసించి పైశాచికానందాన్ని పొందుతున్నారు సీనియర్స్ 'ఈ నాలుగు రోజులు ఓర్చుకో ప్రతిమా! ఈబాధ అనుభవించిన మీరువచ్చే సంవత్సరం మీరూ ఆబాధను గుర్తుపెట్టుకుని మీ జూనియర్స్‌ని రేగ్ చేయకండి. అప్పుడు రేగింగ్ అనే పద్ధతే అంతరించిపోతుంది' అని తనిచ్చిన ధైర్యంతో ప్రతిమ థాంక్స్ చెప్పి వెళ్ళిపోతుందనుకుంది. తనుకానీ వెళ్ళలేదు జంకుతూ అంది,

'అదేకాదు మేడమ్ అనాటమీప్రొఫెసర్ వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు' మా ఇళ్ళల్లో డబ్బు మూలుగుతోందని మీ అమ్మా నాన్న మమ్మల్ని ఇక్కడికి తోలారట షోకులు చేసుకుని తిరగడానికి తప్ప మీకు చదువురాదట" ఇంచుమించు ఏడుస్తూ అంటున్న ప్రతిమను చూస్తే జాలేసింది.

ఓ అందమైన డ్రస్ వేసుకోవడం కూడా తప్పా? మేడమ్! నేను కాలేజీ మానేసి ఇంటికి వెళ్ళిపోతాను మేడమ్' టీనేజ్‌లో అడుగు పెట్టిన పిల్లలు వాళ్ళు ఏమీ తెలియని వయస్సులవి. కానీ అన్నీ తెలుసుననే మనసులు వాళ్ళవి. ప్రొఫెసర్స్ వాళ్ళ మేలు కోరే కోప్పడినా దాన్ని రైట్‌సెన్స్‌లో తీసుకోలేని పసిపిల్లల్ని రెచ్చకొట్టకూడదు. వాళ్ళ మనసుల్ని సున్నితంగానే మీటాలి.

శరీరాన్ని తాకిన చల్లదనానికి తృళ్ళిపడింది దీవెన.

అరె! గమనించనేలేదు తను! సూర్యుడు, చంద్రుడు ఒకే ఆకాశం మీద!.... సూర్యుడు కృంగిపోతూ చంద్రుడు ఉదయిస్తూ.

ప్రొద్దున అదే అంది తను ప్రతిమతో 'మీ ప్రొఫెసర్ అస్తమించేదశలో వున్నాడు. నువ్వు ఉదయిస్తున్న కాంతివి. నువ్వు కాలేజీ వదిలి వెళ్లిపోతే నష్టపోయేది మీప్రొఫెసరూ కాదు, నిన్ను అల్లరి చెసేస్టూడెంట్సూకాదు. నువ్వు.... నువ్వే ప్రతిమా నష్టపోయేది'

అన్ని చెప్పినా ఆ అమ్మాయి మనసు మారడంలేదు.

"ఏం చెయాలి మేడమ్ ఎక్కడ కనబడితే అక్కడ అసభ్యంగా మాట్లాడతావున్నారు. ఆ మాటలు విని ఓర్చుకునేశక్తి నాకులేదు మేడమ్"

'ఏమిటి తనిలా ఆలోచిస్తోందీ రోజు ఇంత చక్కటి అందాల మధ్య కూర్చుని!' తల విదిలించుకున్నా దీవెనను ఈ ఉదయం జరిగిన ఆసంఘటన వదలడం లేదు మాటలేకదా ఈ చెవితోవిని, ఆ చెవితో వదిలేయాలి అని తనంటే,

"ఎంత కాలమని? మేడమ్" అని రోదించే మనసుతో ఎదురు ప్రశ్న వేసింది ప్రతిమ.

'ఎంత పిచ్చి! జీవితకాలంతో పోలిస్తే నాలుగైదేళ్ళకాలం ఎంతకాలమ్మని? సుఖపడేరోజులు ముందున్నప్పుడు కొంతకాలం కష్టపడితే ఏం?'.... ఆవిషయం ఆపిల్లలకు తెలీదు. కానీ తెలుసనుకుంటారు.

ప్రతిమకు ధైర్యం చెప్పే దోరణిలో

'మనం పిరికి వాళ్ళలా పారిపోయే' కొందీ జనంతరిమికొడ్తారు. వాళ్ళని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసే కొందీ భయపడ్తారు' అంటే

'ఇది మీకాలం కాదు మేడమ్' అంది ప్రతిమ

అలా అని తనవైపు చూసిన ప్రతిమ చూపులు తనలో తను నిక్షిప్తం చేసుకున్న చేదు జ్ఞాపకాల్ని త్రవ్వాయి.

కాలేజీ జీవితం అంటేనే ఒక థ్రిల్. అందులో తను తలచుకోగానే తాదాత్మ్యం చెందే కొండల మధ్య సముద్రపుటంచున ఓహ్ ఎంత బావుంటుందీ!

ఇంత వరకు తెలుగులో చదివిన తను ఇంక ఇంగ్లీషులో చదవాలంటే ఓ రకమైన భయం, ఓరకమైన ఉత్సుకత అలా విభిన్నమైన అనుభూతులమధ్య కాలేజీలో అడుగు పెట్టింది తను అందమైన విశాఖలోని ఆంధ్రా మెడికల్‌కాలేజీలో.

ఉదయమంతా చదువు సాయంత్రమైతే ఏరూమ్ మేటుతోనో లేక ఒంటరిగానో వెళ్ళి సముద్రపు ఒడ్డున కొండరాళ్ళ మీద కూర్చుని గంటలు, గంటలు గడిపేయడం అది

ఎంత బావుండేదీ!

కాలేజీ జీవితం ఎంత అందమైనదీ? కొత్త పరిసరాలూ, కొత్తస్నేహితులూ, కొత్త పుస్తకాలూ కొత్త జీవితం! అప్పుడప్పుడూ అమ్మ, అక్కయ్య, అన్న గుర్తొచ్చినా, ఆ తీయటి బాధను మరిపిస్తూ వాళ్ళ దగ్గర నుండి తనెలాగుందోననే ఆరాటం వ్యక్తం చేస్తూ జాబులు ఫోనులు ఓహ్! వాట్ నాట్!!

మెడిసన్ చదివాక ప్రాక్టీస్ పెట్టాలి. తర్వాత పెళ్ళి శ్రీవారికి పిల్లలకు సేవలు అలా అనుకుంటేనే సిగ్గు తెరలు అతనెలాటి వాడొస్తాడో! అందగాడు, మంచి వాడు అయితే జీవితం ఎంత బావుంటుంది!

అలల తెరల నురుగుల్నీ, సంధ్యాకాంతినీ, సముద్రంలో సాగె ఓడల్ని చూసి ఆనందించడం అందెంతహాయి!

దూరాన ఆకాశరాజు సముద్రాన్ని అందుకుంటున్న దృశ్యం ఎంత కమనీయం!

కానీ

'తను మెడికల్ కాలేజీలో తొలి పాదంమోపిన కొత్తల్లోనే తనకు ఓ ఉత్తరం వచ్చింది. అమ్మ దగ్గర నుండేమోనని ఆనందంగా విప్పితే ఆ ముత్యాల్లాటి అక్షరాల్లో ముత్యమంత సంస్కారం కూడా లేదు తన గుండెలు ఎంత వేగంగా కొట్టుకున్నాయనీ! తనశరీరం చమటతో ఎంతలా తడిచి పోయిందనీ! మొదటి సారిగా జుగుప్సతో ఒళ్ళు జలదరించడం అంటే ఎమిటోతెలిసిన క్షణం అది. ఆ ఉత్తరంలో తన అంగాంగ వర్ణనవుంది. తనేదో తప్పు చేసిన భావం తనని కమ్మేసింది. విరక్తితో చాలాసేపు కోలుకోలేక పోయింది తను. వెంటనే రిపోర్టివ్వాలనుకుంది.

ప్రతిమను మార్చే వుద్దేశంతో ఆసంఘటన గురించి ఆ అమ్మాయితో చెప్పిందీరోజు. 'నీలా నేను ఇంటికి పారిపోవాలనుకోలేదు - కేవలం ఆ ఉత్తరాన్ని కసిగా చింపి లెట్రిన్‌లో పోసానంతే.....'

'అలాటి ఉత్తరం మరలా రాలేదా? వాటిని మీరెవరికీ చూపించలేదా!' నీరసంగా అడిగింది ప్రతిమ.

"వచ్చాయి కానీ అన్నీ చదవలేదు చదవకుండానే చింపేసాను ఒక ఆడపిల్లతో ఊహాజనిత దాంపత్యాన్ని వర్ణించే అలాటి ఉత్తరాల్ని ఏ ఆడపిల్ల చదివి ఓర్చుకోగలదు? ఎవరికి చెప్పుకోగలదు? ఎంత మూర్ఖులు వాళ్ళు"!

"మీరెవరికీ చెప్పలేదా?"

'జుగుప్స తప్ప మరో భావం కలగని అలాటి ఉత్తరాలు వ్రాసి ఓ ఆడపిల్ల దగ్గర నుండి వాళ్లేం పొందుతున్నారు? నిరాకరణ తప్ప'

తన నిశ్శబ్దం ప్రతిమలో ఆతృతను పెంచినట్టుంది.

అతను మీకు తెలుసా మేడమ్?"

'తెలుసన్నట్టు తను తలూపితే ప్రతిమ ఆశ్చర్య పోయింది. బహుశా ఎలా తెలుసనో? తెలిసీ ఎలా ఊర్కొందనో అయ్యుంటుంది'

'వెంటాడే మగాడి చూపులు ఆడదానికిట్టే తెలిసిపోయి వాడిని పట్టిస్తాయి. వాళ్ళనుకుంటారు ఉత్తరం ఎవరు వ్రాసిందీ తెలుసుకోలేరుకదా అని, కానీ ఆ వుత్తరం వ్రాసిన మనిషి స్పందన అప్పుడే గ్రహించవచ్చు.'

"విసుగొచ్చి వాడేమనుకుంటాడని ఊరుకున్నాను"

"అతను మీ క్లాస్‌మేటా మేడం?"

కాదని తను అబద్దం చెప్పి తల అడ్డంగా ఊపింది.

ప్రతిమ తల వంచుకుని

"నన్నిప్పుడేం చేయమంటారు మేడం? అతని మీద రిపోర్ట్ ఇవ్వనా?' అంది కొంతసర్దుకుంటూ.

అతనెవరో ఏదో వ్రాస్తే నీ జీవితం కాల్చుకోవడం ఏమిటీ? ఆ ఉత్తరాన్ని ముక్కలుగా చింపిగాలి కొదిలేయక నీకు ఒక్కనిముషం పట్టదు ఆ ఉత్తరం తీసుకెళ్ళి ప్రిన్సిపాల్‌కివ్వను - కానీ అతన్ని డిబార్ చేస్తే అతని జీవితం పాడైపోతుంది. వయసు ఇచ్చిన వుషారులో ఇలా ప్రవర్తిస్తున్నారు. పెద్దవాళ్ళయితే వాళ్ళేమారిపోతారు"

అలా ప్రతిమను ఓదార్చి సర్ది చెప్పానేకానీ, నిజానికి అలావాళ్ళు వీక్‌సెక్స్ అయిన ఆడిపిల్లల్ని ఏడిపించి వాళ్ళుపొందే ఆనందం ఖరీదు ఒక ఆడపిల్ల కొన్ని రోజుల మనోవ్యధ వాళ్ళు దోచుకుంటున్నది, ఆడపిల్లల కాలేజీ తొలిరోజుల మాధుర్యాన్ని.

'తను కాలేజీలో చేరిన మొదటి నాలుగురోజుల్లో ఎంత నరకం అనుభవించిందనీ! తను హోమ్‌సిక్‌నెస్ ఫీల్ కాకుండా అన్నయ్యరోజూ ఫోన్ చేస్తానంటే ఎగిరిగంతేసింది. కానీ ఆ ఛాన్స్‌ని ఎవడో ఉపయోగించుకుంటాడని తను ఊహించిందా?'

మొదటి రోజు అన్న దగ్గర నుండి ఫోన్ వచ్చిందని రూమ్‌మేట్ చెప్తే గంతులేసివెళ్ళిన తను ఎంత నిరాశ పడిందీ ఎంత జుగుప్సగా ఫీల్ అయిందీ!!

"ఫోన్‌లో మత్తుమత్తుగా రహస్య స్వరం ఎవరికో వచ్చిన ఫోన్‌ని పొరపాటున తనకనుకుందేమోనని 'ఎవరు కావాలి?' అని అడిగితే 'నువ్వేకావాలి!' అని జవాబు అర్థం కాకఫోన్ పెట్టేసి ఆరాత్రంతా నిద్రపట్టక, బాధపడింది.

'వీళ్ళిలా ఎందుకు చేస్తారు?'

మరునటిరోజు మరలా రాత్రి పది గంటలకు ఫోన్ - వెళ్ళి రిసీవ్ చేసుకోవాలంటే ఒణుకు మరలా అన్నయ్య చేసుంటాడని ఆత్రుత. అక్క ఎలా వుందో తెలుసుకోవాలని ఆరాటం అన్నతో ఓనిముషం మాట్లాడుకోవాలని కోరిక అదేకోరికతోనే ఫోన్ ఎత్తితే మరలా ఒళ్ళు జుగుప్సతో జలదరించే తగ్గు స్వరం, నువ్వు కావాలి' అని రోత పుట్టించే అట్టింపు నాలుగు రోజులు చూసాక అన్నయ్యతో చెప్తే ఆయన తనకు ఫోన్ చేసేటైమ్ చెప్పాడు. అంతటితో ఆబాధ తీరింది కానీ ఏనైట్ ఉద్యోగులో పనీపాటా లేని డబ్బున్న కుర్రాళ్ళో చేసే ఇలాటి ఫోన్ కాల్స్ వల్ల వాళ్ళనుభవిస్తున్నామనుకునే విలక్షణమైన ఆనందం కోసం వాటికి ప్రతిస్పందించనికాలేజి అమ్మాయిలు ఎంత మనోవ్యధనను భవిస్తున్నారు?' ఏజ్ఞాపకపు తెర తొలగిందో తనకు తన ఆప్త మిత్రురాలు రేఖ గుర్తొచ్చింది. రేఖ తనకంటే రెండేళ్ళు సీనియర్ ఆమె ప్రాక్టీస్ పెట్టిన కొత్తలో తనలాగే ఫోన్‌లో పైశాచిక మైన సంభాష

ణలో ఏమిచెయాలో తెలియనంత సంఘర్షణలో పడిపోయింది.

'ఫోన్ ఎత్తుకుంటే, చాలా లోటోన్‌లో నేనుగుర్తున్నానా రేఖా అనే మనిషిని భరించలేకపోయేది అదీఅర్ధరాత్రిళ్ళు పగలంతా పనిచేసి అలసిపోయి మెదడు విశ్రాంతి తీసుకునే టైమ్

ఫోనీ ఫోన్ లిఫ్ట్ చేయకపోతే ఏకాస్పుకేను వచ్చిందోననే కబురేమో కేస్‌మిస్ అయిపోతామేమో అనే ఆరాటం.

పాపం ఆరోజుల్లో చాలా నలిగిపోయింది రేఖ.

సన్న చినుకు, చినుకు మీద చినుకు, చుట్టూ పరచుకుంటున్న కనుచీకటి ఛ! ఇంత అందమైన పరిసరాల్ని పట్టించుకోకుండా, అపురూపమైన కాలేజీ జీవితంలో అపశృతిలాటి ఇలాటి సంఘటనల్ని నెమరు వేసుకుంటోందేమిటి?'

ఇలాటి వ్రాతల్లో వచ్చే ఉత్తరాల్ని చదవకుండా చింపేస్తే రెస్పాన్స్‌రాని ఆపిల్లాడు వ్రాయడం మానేస్తాడు, ఫోన్‌కాల్ మనది కాదని తెలిస్తే మాట్లాడకుండా పెట్టేస్తే ఇక ఫోన్ చెయ్యడు. అతను రేపు పెద్దవాడై పశ్చాత్తాపపడ్తాడు. రేపు తన పిల్లలకు ఇలా చేయెద్దని బుద్దులు చెప్తాడు. కానీ వాళ్ళు బుద్దిగా వుంటారా? వాళ్ళ వయస్సు బుద్దిగా వుండనిస్తుందా?

ఆవయస్సుతాలూకు అసభ్య ప్రవర్తన మారేరోజు వచ్చే వరకు ఈనాటి కాలెజీ ఆడపిల్లలు వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి. ఆ రోజు కోసం ఎదురుచూడాలి. అంతేగానీ, ఈ చిన్న చిన్న వడగళ్ళు తప్పించుకోను వర్షమే వద్దను కుంటే ఎలా?

చీకటి మేలిముసుగును మెల్లిగా తొలిగిస్తూ వెన్నెలకాంతి కొండని ఆక్రమించుకుంటోంది. జీవితసత్యాన్ని చెప్తూ.